## పాఠం 14

# దేవుని వైపు తిరిగేందుకు పిలుపు

## (హోషేయ 14)

ఇశ్రాయేలు పశ్చాత్తాపపడాలన్న విన్నపముతో హోషేయ గ్రంథం ముగుస్తుంది. 14వ అధ్యాయం "ప్రవచనమంతటికి సరైన ముగింపు. దీని సందేశం సానుకూలమైనది: ఇశ్రాయేలు పశ్చాత్తాపం యెహోవా క్షమాపణకు సరిపోయింది."[1] అధ్యాయమంతయు పశ్చాత్తాపం గురించి చెప్పబడింది. న్యాయ విమర్శ అను చీకటి కోణంలో ప్రవక్త నిరీక్షణను చూస్తున్నాడు.

### పశ్చాత్తాప పడేందుకు పిలుపు (14:1-3)

మొదటిగా, పశ్చాత్తాపపడాలని హోషేయ ప్రజలను కోరుతున్నాడు. వారు పశ్చాత్తాపాన్ని చూపించాలని కోరుతున్నాడు. అందుకని పశ్చాత్తాపం యొక్క అవసరత, స్వభావం గురించి అతడు చెప్తున్నాడు:

> 1ఇశ్రాయేలు, నీ పాపము చేత నీవు కూలితివి గనుక నీ దేవుడైన యెహోవా తట్టుకు తిరుగుము. 2మాటలు సిద్ధపరచుకొని యెహోవా యొద్దకు తిరుగుడి; మీరు ఆయనతో చెప్పవలసినదేమనగా – మా పాపములన్నిటిని పరిహరింపుము; ఎడ్లకు బదులుగా నీకు మా పెదవుల నర్పించుచున్నాము. నీ వంగికరింపదగినవి అవే మాకున్నవి. 3అష్షూరీయుల చేత రక్షణ నొందగోరము, మేమికను గుఱ్ఱములను ఎక్కము – మీరే మాకు దేవుడని మెమిక మీదట మా చేతి పనితో చెప్పము; తండ్రిలేని వారి యెడల వాత్సల్యము చూపువాడవు నీవే గదా.

ఇశ్రాయేలు పాపము చేసింది కాబట్టి అది "కూలిపోయింది" (14:1); కాబట్టి ప్రజలు దేవుని "వైపు తిరగాలి" లేదా పశ్చాత్తాపం పొందాలి.[2] వారు దేవుని వైపు తిరిగేందుకు, ఆయనతో మాట్లాడేందుకు పశ్చాత్తాపం అవసరం. వారు దేవుని యొద్దకు వెళ్ళి క్షమాపణ నిమిత్తం ఆయనతో మాట్లాడాలి. వారు ఆయనకు "జిహ్వా ఫలము" అర్పించాలి (14:2). వారు క్షమాపణతో పాటు మరలా ఎన్నడూ పాపం చేయమని ఒప్పుకోవాలి (1) వారికమీదట విమోచన నిమిత్తం ఇతర దేశాలపై (ఐగుప్తు లేదా అష్షూరు) ఆధారపడరు. (2) వారి స్వంత సైన్యము, గుఱ్ఱములు, ఇతరములపై ఆధారపడరు.[3] (3) వారు అన్యదేవతలను ఇక ఆరాధించరు. విగ్రహములను, తమ చేతితో చేసిన విగ్రహములను వారు పారవేస్తారు (14:3).[4] వారు ఈ విధంగా పశ్చాత్తాపపడితే దేవుని నుండి క్షమాపణ నొందుతారు. ఎందుకంటే దేవుడు ఎంతో కృప, కనికరం గలవాడు "తండ్రి లేని వారి యెడల వాత్సల్యము చూపువాడు దేవుడే."

### పశ్చాత్తాపము యొక్క బహుమానములు (14:4-7)

ఇశ్రాయేలు దేవుని యొద్దకు తిరిగివస్తే దేవుని యొద్దనుండి ఇశ్రాయేలు ఏం ఆశిస్తుంది.

ఈ అధ్యాయంలో హోషేయ చెప్తున్న రెండవ విషయం ఇశ్రాయేలు పశ్చాత్తాపపడితే - అందుకు తగిన బహుమానం ఏమిటి అన్న విషయం.

**చేయబడిన వాగ్దానములు**

ఇశ్రాయేలు పశ్చాత్తాపపడితే అందుకు చేయబడిన వాగ్దానములు, వాటి నెరవేర్పును చూద్దాము.

> [4]వారు విశ్వాసఘాతకులు కాకుండా నేను వారిని గుణపరచుదను. వారిమీదనున్న నా కోపము చల్లారెను. మనస్ఫూర్తిగా వారిని స్నేహింతును.

వారిని "ప్రేమ చేత గుణపరచి, వారిని అభివృద్ధి చేస్తానని" దేవుడిక్కడ చెప్తున్నాడు.[5]

*గుణపరచడం, క్షమాపణ.* వారి విశ్వాసఘాతకం ఎంతో గొప్ప వ్యాధి. దేవుడు వారి యెడల చేస్తున్న మొదటి పని వారి "విశ్వాసఘాతకాన్ని గుణపర్చడం" - మరో మాటలో చెప్పాలంటే వారిని క్షమించడం.[6] ఆయన వారిని క్షమించిన తరువాత వారి పాపము వలన పుట్టిన దేవుని కోపము "చల్లారిపోయింది" దాని స్థానంలో దేవుని ప్రేమ వచ్చింది.[7]

> [5]చెట్టునకు మంచు ఉన్నట్లు నేనతని కుందును, తామరపుష్పము పెరుగునట్లు అతడు అభివృద్ధి నొందును, లెబానోను పర్వతము దాని వేళ్లు తన్నునట్లు వారు తమ వేళ్లు తన్నుదురు.

*అభివృద్ధి, స్థిరత్వం.* ఇశ్రాయేలు తామర పుష్పము పెరుగునట్లు అతడు అభివృద్ధి చెందునట్లు దేవుడు వారికి మంచై యుంటాడు. అలాగే "లెబానోను పర్వతము మీద దాని వేళ్లు తన్నునట్లుగా," దేవుడు ఇశ్రాయేలును బలపరచి స్థిరపరుస్తాడు. వారు ఆ ప్రాంతంలో స్థిరులయ్యే అవకాశాన్ని దేవుడు ఇస్తున్నాడు.[8]

> [6]అతని కొమ్మలు విశాలముగా పెరుగును, ఒలీవచెట్టునకు కలిగినంత సౌందర్యము అతనికి కలుగును, లెబానోనుకున్నంత సువాసన అతనికుండును.

*సౌందర్య ప్రభావములు.* ఇశ్రాయేలు యొక్క ఎదుగుదల, సమృద్ధి "సౌందర్యాన్నిస్తుంది." దేశం అందరిచేత పొగడబడుతుంది. దాని ప్రభావం దాని చుట్టుప్రక్కలన్నిటా వెల్లడియవుతుంది. లెబానోను ప్రాంతపు వాసులందరూ దాని సువాసనను గ్రహిస్తారు.

> [7]అతని నీడ యందు నివసించువారు మరలివత్తురు. ధాన్యము వలె వారు తిరిగి మొలుతురు. ద్రాక్ష చెట్టువలె వారు వికసింతురు. లెబానోను ద్రాక్షరసము వాసనవలె వారు పరిమళింతురు.

*ఇతరులను ఆశీర్వదించుట.* ఇశ్రాయేలు యొక్క సౌందర్య ప్రభావమును బట్టి అది ఇతర దేశములకు ఆశీర్వాదముగా ఉంటుంది.[9] ఇశ్రాయేలు యొక్క "నీడలోనున్న" వారు, ఇశ్రాయేలు చుట్టుప్రక్కల నున్నవారు[10] - ఆశీర్వదించబడుతారు. వారు "ధాన్యమువలె తిరిగి మొలచి," "ద్రాక్ష చెట్టు వలె" వికసిస్తారు (14:7). ఇశ్రాయేలు ఖ్యాతి దాని ప్రక్కనున్న ప్రాంతాల వృద్ధితో కనబడుతుంది. ఇశ్రాయేలు చేత ప్రభావితులైన వారు "లెబానోను ద్రాక్షరసపు వాసన వలె" పరిమళిస్తారు (14:6).

### నెరవేర్చబడిన వాగ్దానములు

హోషేయ 14:4-7లోని వాగ్దానములు ఎప్పుడు నెరవేరాయి? వేయ్యేండ్ల పాలన ముందే అన్నవారు అవి ఇంకా నెరవేర్చబడలేదు అంటారు. అవి వేయ్యేండ్ల కాలంలో అంత్య దినాల్లో నెరవేరనున్నాయా?[11] కాదు. వేయ్యేండ్ల పాలన ముందే అన్న వారి భోదనలకు సంబంధించిన అనేక సందేహాస్పద విషయాలు దీన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.

రెండవదిగా, అనేక మంది దీన్ని మెస్సీయకు సంబంధించి నదిగా, చూస్తారు. దీన్ని పెంతెకొస్తు దినాన ఆరంభమై క్రీస్తు యేసు చేత నిర్మించబడిన సంఘమునకు దీన్ని అన్వయిస్తారు. ఉదాహరణకు జేమ్స్ బర్టన్ కాఫేమన్ ఇలా చెప్తున్నాడు, “ఈ అధ్యాయం క్రీస్తు యేసు రాజ్యంలో నూతన ఇశ్రాయేలు యొక్క వైభవాన్ని చెప్తుంది ... ఇది మెస్సీయకు సంబంధించినది. ఇందులోని ప్రతి లైనులో క్రొత్త నిబంధన కనబడుతుంది.”[12] అయితే, ఏ క్రొత్త నిబంధన గ్రంథకర్తయు ఈ మాటలను దేవుని సంఘానికి అన్వయించలేదు కాబట్టి అవి మెస్సీయ రాజ్యంలో నెరవేర్చబడ్డాయి అని ఖచ్చితంగా చెప్పలేము.

ఈ వాక్యం యొక్క నెరవేర్పు ఇంకనూ నెరవేరనుందని నమ్మేవారు మరియు ఈ వాక్యం సంఘ స్థాపన సమయంలో నెరవేరిందని నమ్ము వారివురు. ఈ వాక్యంలో పునరుద్ధరించబడిన యూదా సరిపోలేదని వాదిస్తారు.[13] ఎజ్రా, జెరుబ్బాబెలు కాలంలో యూదా పునః నిర్మాణ సమయంలోనూ యూదా ఈ లక్షణాలను చూపించలేదు.

ఈ గందరగోళానికి పరిష్కారం ఏమిటి? ఈ మూడో సాధ్య విషయం ఏమంటే ఈ వాగ్దానం శరత్తుతో కూడినది. ఇశ్రాయేలు పశ్చాత్తాపపడితే ఈ ఆశీర్వాదాలను పొందుకుంటుంది. దేశం పశ్చాత్తాప పడలేదు కాబట్టి ఈ ప్రవచనాలు నెరవేరలేదు. ప్రవక్తలు చెప్పిన భవిష్య ప్రవచనాలు చాలావరకు శరత్తులతో కూడినవే.

నాలుగవ సాధ్యత ఏమంటే, దైవావేశిత గ్రంథకర్త ఇక్కడ అతిశయోక్తిగా మాట్లాడుతున్నాడు. అదే అయితే, ఇశ్రాయేలు బబులోను చెరనుండి తిరిగివచ్చినప్పుడు వాక్యంలోనున్న వివరణ అంతగా గాకపోయినా కొంతవరకు ఇది నెరవేరింది.

ఈనాటి వ్యాఖ్యానకర్తలకు ఎదురయ్యే ప్రధాన ప్రశ్న ఏమంటే, “ఆదిమ చదువరులు లేదా శ్రోతలు ఈ వాక్యాన్ని ఎలా అర్థం చేసుకున్నారు?” అన్నదే. *వారు పశ్చాత్తాప పడితే ఆశీర్వదించబడతామని* వారు అర్థం చేసుకున్నారు అన్నదే. వారు పశ్చాత్తాప పడితే ఆశీర్వదించబడతామని వారు అర్థం చేసుకొని యుంటారు. అలా అర్థం చేసుకునేందుకు అధ్యాయం యొక్క ప్రాథమిక సందేశాన్ని గ్రహించాలి.

## పశ్చాత్తాప పడుటకు రెండు కారణాలు (14:8, 9)

ఇశ్రాయేలు పశ్చాత్తాపపడేందుకు ప్రవక్త రెండు కారణాలను చూపిస్తూ హోషేయ ఈ అధ్యాయాన్ని, ఈ గ్రంథాన్నీ ముగిస్తున్నాడు.

### దేవుని స్వభావాన్ని బట్టి

ఇశ్రాయేలు పశ్చాత్తాప పడేందుకు కారణమేమంటే, దేవుని స్వభావం గురించి ప్రజల అవగాహన.

[8]ఎఫ్రాయిమూ–బొమ్మలతో నాకిక నిమిత్తమేమి? నేనే ఆలకించుచున్నాను, నేను ఎఫ్రాయిమును గూర్చి విచారణ చేయుచున్నాను, నేను చిగురుపెట్టు సరళవృక్షమువంటి వాడను, నా వలననే నీకు ఫలము కలుగును.

14:1లో తన దేశమును "ఎఫ్రాయిము,"[14] అని పిలవడం ద్వారా దేవుడు తిన్నగా విషయానికొస్తున్నాడు. తన స్వభావం ఏమిటో ఎరిగియుండాలని ఆయన వారిని కోరుతున్నాడు. (1) ఆయనకు "బొమ్మలతో పనిలేదు" అవి ఎటువంటి భావాలు లేకుండా, ఆలోచించలేని, వినలేని, మాట్లాడలేని, ఏమీ చేయలేని చనిపోయిన స్థితిలో ఉండగా, దేవుడు శక్తిమంతుడు, సజీవుడు. అవి మనుష్యుని సృష్టములు కాగా, ఆయన మనుష్యులతో కలిపి సర్వసృష్టికి సృష్టికర్త. కాబట్టి తన ప్రజలు విగ్రహారాధికులు కాకముందే ఆయన ఉనికి ఉంది. (2) ఆయన తన ప్రజలను ప్రేమిస్తున్నాడు, "శ్రద్ధ వహిస్తున్నాడు" విచారణ చేయుచున్నాడు. తన నీడ కోసం వచ్చిన వారికి "సరళ వృక్షము దీవించినట్లు" ఆయన వారిని ఆశీర్వదిస్తున్నాడు. ఇశ్రాయేలు ఫలమునకు ఆయనే మూలము.[15] దేవుని స్వభావం గురించి ఆలోచించడం ద్వారా ఇశ్రాయేలు దేవుని "వైపు" తిరుగుతుంది.

**విధేయత జ్ఞానమును బట్టి**

ఇశ్రాయేలు దేవుని వైపు తిరగడానికి గల రెండవ కారణము జ్ఞానమును అనుసరించడము.

[9]జ్ఞానులు ఈ సంగతులు వివేచింతురు, బుద్ధిమంతులు వాటిని గ్రహింతురు; ఏలయనగా యెహోవా మార్గములు చక్కనివి, నీతిమంతులు దాని ననుసరించి నడుచుకొందురు గాని తిరుగుబాటు చేయువారి దారికి అది అడ్డము గనుక వారు తొట్రిల్లుదురు.

తాను చెప్పినది "వివేచించ," మని "గ్రహించ"మని తన చదువరులు శ్రోతులకు చెప్తూ హోషేయ ఈ అధ్యాయాన్ని, గ్రంథాన్ని[16] ముగిస్తున్నాడు. (వారు అలా చేసియుంటే, తమ జీవితంలో "యెహోవా మార్గములను" గూర్చిన జ్ఞానమును కలిగియుంటారు.)

హోషేయ చదువరులు ఎందుకు ఈ విషయాలను గ్రహించాలి? ఎందుకంటే "యెహోవా మార్గములు చక్కనివి, నీతిమంతులు దానిననుసరించి నడుచుకొందురు." దేవుని మార్గమును ఎరిగియుంటే సరిపోదు. దేవుని ప్రజలు తమ గ్రహింపు, వివేచనమును బట్టి ఆశీర్వదింపబడాలంటే, దేవుని మార్గములను "ఎరిగి"యున్నవారు వాటిలో "నడువాలి" లేదా దేవుని సందేశకులు ఇచ్చిన దేవుని విధులకు లోబడియుండాలి. నీతి మంతులకు విరుద్ధమైన తిరుగుబాటు దారులు దేవుని మార్గములో "తొట్రిల్లుదురు" వారు వాక్యానికి లోబడియుండరు. దేవుని మార్గములో "నడవాలా" లేక "తొట్రిల్లాలా" అన్న విషయమై ఇశ్రాయేలు ఆలోచించుకోవాలి. అది ఇశ్రాయేలు చరిత్రలో కొనసాగింది, ఇప్పుడూ కొనసాగుతుంది. జ్ఞానులైన వారు దేవుని వాక్యాన్ని విని, దానికి విధేయులైయుంటారు. ఇశ్రాయేలు వారు, హోషేయ చదువరులు జ్ఞానులైన వారు అని నిరూపించుకోవాలంటే, వారు దేవుని వాక్యాన్ని విని, దానికి విధేయులైయుంటారు. ఇశ్రాయేలు వారు, హోషేయ చదువరులు జ్ఞానులుగా పిలువబడాలంటే, ఆ కాలంలో హెచ్చుగా ఎంచబడాలంటే,[17] వారు పశ్చాత్తాప పడి దేవుని మార్గంలో నడవాలి.

## ఆశీర్వదించుటకు ఆశీర్వదింపబడడం (14:7)

తన ప్రజలు తిరిగి దేశమునకు తిరిగివచ్చిన తరువాత దేవుడు వారిని ఎలా ఆశీర్వదిస్తాడని విషయాన్ని హోషేయ 14:4–7లో చెప్తున్నాడు. అందులో ఒకటి ఇది "అతని నీడయందు నివసించువారు మరలివత్తురు. ధాన్యము వలె వారు తిరిగి మొలుతురు ద్రాక్షచెట్టువలె వారు వికసింతురు. లెబానోను ద్రాక్షారసము వాసనవలె వారు పరిమళింతురు" (14:7). మరోమాటలో చెప్పాలంటే, ఇశ్రాయేలు ఆశీర్వదించబడినప్పుడు వారి ప్రభావము నొందిన అన్యులు సైతం ఆశీర్వదించబడెలా వారు ఆశీర్వాదముగా ఉంటారు.

దేవుడు ఎరితోనైతే నిబంధనను కలిగియుంటాడో వారు ఇతరులకు ఆశీర్వాదముగా ఉండేలా వారుండాలని దేవుడు కోరుకుంటాడు. దేవుడు అబ్రహామును ఆశీర్వదిస్తానని, అతని సంతతిని ఆశీర్వదిస్తానని అంతేగాక, అతడు సంతతి వారందరూ ఇతర దేశములకు "ఆశీర్వాదముగా ఉంటారని" చెప్పాడు (ఆదికాండము 12:2). తన నిబంధనా ప్రజలైనా ఇశ్రాయేలును ఆశీర్వాదించడం మాత్రమే గాక, వారు ఇతరులకు ఆశీర్వాదంగానూ ఉంటారని దేవుడు చెప్తున్నాడు (ఉదాహరణకు, "యాజకునిగా" పని చేయడం ద్వారా; నిర్గమకాండము 19:6).

ఈనాడు, తన జనులైన క్రైస్తవులు తమ చుట్టునున్న వారికి ఆశీర్వాదముగా ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు. మంచి చేయడం ద్వారా, సహాయం చేయడం ద్వారా మనమీ లోకానికి ఆశీర్వాదముగా ఉండగలం (గలతీయులకు 6:10). అన్నిటి కంటే ప్రధానముగా, ఈ లోకానికి సువార్తను అందించడం ద్వారా మనం ఇతరులకు ఆత్మీయశీర్వాదంగా ఉండగలం.

## "యెహోవా మార్గములు చక్కనివి" (14:9)

"యెహోవా మార్గములు చక్కనివి" (14:9) అని హోషేయ వ్రాస్తున్నపుడు తాను చెప్పినది చేయాలని అతడు తన శ్రోతలకు వ్రాస్తున్నాడు, వారు ఎందుకు ఆయన వైపు తిరగాలి? ఎందుకంటే, "యెహోవా మార్గములు చక్కనివి."

ఆ వాక్యాన్ని హోషేయ సందేశముగా గాకుండా అంతకంటే మరింత అర్థముతో దాన్ని అన్వయించవచ్చు, దేవుడు అన్ని విధాలా పరిపూర్ణుడు. కాబట్టి ఆయన చేసిన ప్రతిదీ మంచిదే. నీతిమంతులు బాధలుపడేలా ఆయన ఎందుకు అనుమతించాడు లేదా విపత్తులు ఎందుకు సంభవిస్తాయి లేదా దుష్టులను నిత్య నాశనమునకు ఎందుకు పంపుతాడు అన్న విషయాలను గ్రహించడం మనకు కష్టతరమే అయినా ఒకటి మాత్రం సత్యం, "యెహోవా మార్గములు చక్కనివి లేదా సరైనవి" ఆయన చేసినది మనకు అర్థం అయినా, కాకున్నా అది మాత్రం సరైనదే!

మన వాక్యధ్యానాన్ని ఆ గ్రహింపుతో ప్రారంభిస్తే అనవసర విషయాలతో, ఆలోచనలతో వ్యర్థం చేయము. దేవుడు చేసినది ఎందుకలా చేశాడు అన్న విషయాన్ని అర్థంచేసుకునేందుకు ప్రయత్నించడం మన పని కాదుగాని, ఆయన మన నుండి ఏం ఆశిస్తున్నారో గ్రహించి – దాన్ని చేయడం మన పని.

## సూచనలు

[1]Francis I. Andersen and David Noel Freedman, *Hosea*, The Anchor Bible (Garden City, N.Y.: Doubleday & Co., 1980), 643. [2]ఇశ్రాయేలు యొక్క పాపములను బట్టి అది నశిస్తుందని, అయినను వారు పశ్చాత్తాపపడితే ఆశీర్వదింపబడతారన్న పరస్పర విరుద్ధ వాక్యాలు ఇతర ప్రవక్తల వాక్యాల్లోనూ కనబడతాయి. నాశనమైనా ప్రవక్తలు ఇశ్రాయేలు పునరుద్ధరణ సమయాన్ని చూసి ఇశ్రాయేలు శేషము ఆశీర్వదింపబడుతుందన్నారు. [3]"యుద్ధము దాదాపు అంతమైనది, ఇందులోనే యూదులు గుర్రాన్ని వాడేవారు" (Paul T. Butler, *The Minor Prophets: The Prophets of the Decline-Obadiah, Joel, Jonah, Amos, Hosea,* Bible Study Textbook Series [Joplin, Mo.: College Press, 1968], 578). [4]ఇశ్రాయేలు "తమ నమ్మకం తప్పిందని గుర్తించాలి. అష్షూరు లేదా సైనము (యుద్ధ గుఱ్ఱాలు), లేదా తమ *దేవతలు* తమను *రక్షించలేవని* వారు గుర్తించాల్సింది" అని ఒక వ్యాఖ్యానకర్త వ్రాస్తున్నాడు. (Philip G. Camp, "Hosea," in *The Transforming Word: One-Volume Commentary on the Bible,* ed. Mark W. Hamilton [Abilene, Tex.: Abilene Christian University Press, 2009], 672.) [5]Gene M. Tucker, "Hosea," in *Harper's Bible Commentary*, ed. James L. Mays (San Francisco: Harper & Row, 1988), 715. [6]దీన్ని 2 దినవృత్తాంతములు 7:14తో పోల్చండి: "నా పేరు పెట్టబడిన నా జనులు తమ్ముతాము తగ్గించుకొని ప్రార్థనచేసి నన్ను వెదకి తమ చెడుమార్గములను విడచిన యెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్థనను విని, వారి పాపమును క్షమించి వారి దేశమును స్వస్థపరచుదును." [7]"నేను వారిని మనస్ఫూర్తిగా స్నేహింతును" అని దేవుడు చెప్పినపుడు, వారింతకు ముందు పాపంలోనున్నప్పుడు ఆయన వారిని ప్రేమించలేదు అన్నది అర్థం కాదు. గాని వారిని మరలా ప్రేమిస్తాడన్నది అర్థం. వారాయనకు తిరుగుబాటు చేసినప్పుడు ఆయన వారియెడల తన "ప్రేమను వ్యక్తం చేయలేకయున్నాడు." "నిర్గమకాండము 11:1లో దేవుని ప్రేమ వ్యక్తం చేయబడింది. అది ఇశ్రాయేలు అన్యదేవతలను అనుసరించినప్పుడు (2:5, 7, 10, 12–13), బయలులో నున్నప్పుడు (3:1) అక్రమసంబంధాలు ఏర్పరచుకున్నప్పుడూ (8:9) ఉండింది" అని David Allan Hubbard చెప్తున్నాడు. (David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989], 229-30.) [8]Allen R. Guenther ఇలా వ్రాస్తున్నాడు, "హోషేయ 9:16లో ఇశ్రాయేలు వేరు ఎండిపోయిన ద్రాక్షచెట్టులో పోల్చబడింది, అది ఎండిపోయింది, కాయలు రాలిపోయాయి. ఇశ్రాయేలు యొక్క రాబోవు రక్షణ ఇశ్రాయేలును *లెబానోను మీద వేరు* తన్ని స్థిరంగా ఎదుగుతున్న చెట్టుతో పోలింది" (Allen R. Guenther, *Hosea, Amos,* Believers Church Bible Commentary [Scottdale, Pa.: Herald Press, 1998], 210). [9]Homer Hailey, *A Commentary on the Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1972), 183. ఇశ్రాయేలు ద్వారా దేవుడు ఇతర దేశములను ఆశీర్వదించాలనుకున్నాడు. (ఇదే అబ్రహామునకు దేవుడిచ్చిన వాగ్దానం; చూడండి ఆదికాండము 18:18; 22:18; 26:4.) ఇశ్రాయేలు పశ్చాత్తాపపడియుంటే, దేవుడు దాని ద్వారా తన ప్రణాళికను నెరవేర్చియుండేవాడు. [10]మరో సాధ్యతను గుయెందర్ ఇస్తున్నాడు. ఇశ్రాయేలు "నీడలో నుండు" వారంటే, ఇశ్రాయేలుతో "కలిసి జీవిస్తున్న అన్యులని" చెప్తున్నాడు–వీరు ఇశ్రాయేలులో ఉంటూ దేవుని ఆరాధించువారు. దేవుని ప్రజలు చెరలోకి వెళ్ళినప్పుడు వారు నీరసించి యుంటారు కానీ ఇశ్రాయేలు పునరుద్ధరణ వారికి ఆశ్రయం కల్పించి యుంటుంది. (Guenther, 211-12.)

[11]Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7, *Daniel-Minor Prophets,* ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985), 224 నుండి ఈ భావం తీసుకోబడింది. [12]James Burton Coffman, *Commentary on the Minor Prophets*, vol. 2, *Hosea, Obadiah, and Micah*, rev. ed. (Austin, Tex.: Firm Foundation Publishing House, 1986), 225. [13]ఈ విషయాలు "యూదుల చరిత్రలో" సరిపోవు కాబట్టి ఇది మెస్సీయకు సంబంధించినది అని (Butler) అంటున్నాడు. (Butler, 581.) ప్రిమిల్లేనియుల భావం అనుసరించి Leon J. Wood ఇలా అంటున్నాడు, "4–8 వచనాల్లోనున్న దేవుని ఆశీర్వాదాలు వెయ్యేళ్ళ కాలం వరకు రావు కాబట్టి – ఈ వాక్యం యొక్క అర్థం అంత్యదినములకు చెందినది" (Wood, 224). [14]"ఎఫ్రాయీమూ" అన్న మాట దేవుడు తన ప్రజల పట్ల కలిగియున్న బాధను చూపుతుంది. (పోల్చండి 11:8.) [15]"14:8 యొక్క చివరి రెండు మాటలు దేవుడు కలిగియున్న ఫల వృక్షము యొక్క సమృద్ధి, ఆశీర్వాదాన్ని తెలియ జేస్తున్నాయి" అని డెరెక్ కిడ్నర్ అంటున్నాడు. (Derek Kidner, *The Message of Hosea: Love to the Loveless*, The Bible Speaks Today [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1981], 125.) [16]14:9 అనేది ఉపసంహారముగా Butler చూస్తున్నాడు. (Butler, 584.) [17]14:9 యొక్క మాటలు, విధానం జ్ఞాన సాహిత్యం ప్రభావాన్ని చూపుతున్నాయని Hubbard చెప్తున్నాడు. (Hubbard, 233.)